జై శ్రీమన్నారాయణ!

పరమహంస పరివ్రాజకులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో...

# విజయకీలాద్రి దివ్యక్షేత్రము ప్రథమ బ్రహ్మోత్సవములు

తేది 22.01.2018 నుండి 28.01.2018 వరకు

సీతానగరం, గుంటూరుజిల్లా

ఫోన్: 08645 272929, 272353

శ్రీమతే రామానుజాయ నమః

జై శ్రీమన్నారాయణ!

పరమహంస పరివ్రాజకులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో..

## శ్రీభగవద్రామానుజ సహస్రాబ్ది సందర్భముగా

గుంటూరుజిల్లా, సీతానగరం శ్రీవిజయకీలాద్రిపై

## 135 అడుగుల సమతా మూర్తి

వివరాలకు

సీతానగరం, గుంటూరుజిల్లా

ఫోన్: 08645 272929, 272353

E-mail : jetsitanagaram@gmail.com, ramanuja.vijayakiladri@gmail.com Visit us: www.chinnajeeyar.org

## విజయకీలాద్రి దివ్య క్షేత్రం

1965వ సంవత్సరంలో శ్రీపెద్ద జీయర్‌స్వామివారు ఇక్కడ వేంచేసి ఉన్న సమయంలో అప్పటి ఆలయ కమిటీ పెద్దలంతా శ్రీపెద్దజీయర్‌స్వామివారిని ఆశ్రయించారు. శ్రీస్వామివారు కూడా ఈ **విజయకీలాద్రి** పర్వతాన్ని చూసి, ఇది చాలా గొప్పదని, దీనిపై భవ్యమైన ఆలయాలను నిర్మాణం చేయాలని సంకల్పించి, శిలామయంగా 350 విశాలమైన మెట్లమార్గం ఏర్పరిచారు.

సంకల్పం మంచిదైతే కావాల్సిన వన్నీ వాటికవే సమకూరుతాయి అనడానికి నిదర్శనం విజయకీలాద్రి ఆలయ సముదాయ నిర్మాణం. శ్రీపెద్ద జీయర్ స్వామివారు 56 ఏళ్ళ క్రితం చేసిన మహాసంకల్పం. (శ్రీపెద్ద జీయర్‌స్వామివారు సత్యసంకల్పులని కాంచీపురానికి చెందిన శ్రీ ప్రతివాది భయంకర అణ్ణంగరాచార్య స్వామివంటి పెద్దలంతా కీర్తించారు.) త్రిమతాచార్యులలో మణిపూసలా ప్రకాశించే మహానుభావులు భగవత్ రామానుజులు. భూమిని పునీతం చేసిన గొప్ప జగదాచార్యులు శ్రీరామానుజుల సహస్రాబ్ది సందర్భంగా, ఆ మహనీయుని సేవలో మన విజయకీలాద్రిపై ఈ భవ్యమైన దివ్యాలయాలు ప్రతిష్ఠ జరుపుకోవడం ఎంతో శుభదాయికం. ఇలాంటి ఒక చారిత్రాత్మక సన్నివేశంలో పాల్గొనే అదృష్టం ఇక్కడి భక్తజనులకు లభించింది".

**గుంటూరు జిల్లా సీతానగరం**లో మన **జెట్, వేద విద్యాలయం** వెనుక భాగంలో కొలువై ఉంది **శ్రీ విజయకీలాద్రి** పర్వతరాజం. కృష్ణా నదీతీరంలో వెలసిన ఈ క్షేత్రం పరమ పావనం స్వయంగా అర్జునుడే తపమాచరించిన అద్రిరాజం, ఇది సకల దేవతా నిలయం. కృష్ణమ్మ తరంగాలు నిత్యం తాకుతూ ప్రవహించే **విజయకీలాద్రి** ప్రాశస్త్యం అమోఘం.

ఉత్తరవాహినిగా నది ప్రవహిస్తుండటం ఏ క్షేత్రానికైనా అత్యంత శ్రేయోదాయకం. తిరుపతికి ఉత్తరంలో పుష్కరిణి ఉండటం విశేషం. ఇక ఈక్షేత్రానికి మూడు వైపులా నదీమతల్లి ప్రవాహం, వాస్తురీత్యా అత్యంత శుభదాయకం, సకల సంపత్ ప్రదము. శ్రీరంగం లాంటి దివ్యక్షేత్రంలో కావేరీ నది ఏ విధంగా మూడు వైపులా ప్రవహిస్తుందో, అదే తరహాలో **విజయకీలాద్రి**కి కూడా మూడు వైపులా కృష్ణమ్మ నదీజలాలు ప్రవహిస్తున్నాయి.

తిరుపతి, శ్రీరంగం లాంటి దివ్యక్షేత్రాల సమ్మిళితంగా, అంతటి అద్భుత వైభవంతో **విజయకీలాద్రి** విలసిల్లుతుందని, తద్వారా రాష్ట్రానికి, దేశానికి సర్వశుభాలు కలిగిస్తుందని వాస్తు, జ్యోతిష శాస్త్ర నిపుణులు తెలుపుతున్నారు.

పరమహంస పరివ్రాజకాచార్య **శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి**వారి దివ్య మంగళాశాసనాలతో, ఈ విజయకీలాద్రి, పవిత్రనగరాజమై భక్తులకు కొంగుబంగారమై వరాలిచ్చే దివ్యదేవతా నిలయమై కొలువుదీరింది.

**విజయకీలాద్రి** లాంటి పరమ పవిత్రాద్రిపై 10 ఆలయాలలో కొలువుదీరిన భగవంతుని దర్శించడం జన్మజన్మల భాగ్యం. సకల సంపద కారకం. ముక్తిప్రదాయకం. రండి! సకల సంపదలను అందించే ఆ విజయకీలాద్రిపై సకలదేవతలను కొలుచుకుందాం! భగవద్రామానుజాచార్యుల వేయేళ్ల పండుగకు కానుకలా మనకు ఆచార్యుల వారు అందించిన ఈ సదవకాశాన్ని అందరమూ అందుకుందాం! భావితరాలకు మన సంస్కృతిని అందిద్దాం!

జై శ్రీమన్నారాయణ!

**శ్రీమదుభయ వేదాన్తాచార్య పీఠము**

సీతానగరం, గుంటూరుజిల్లా.



జై శ్రీమన్నారాయణ!

**శ్రీమన్నారాయణ రామానుజ యతిభ్యో నమః**

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో...

# శ్రీవిజయకీలాద్రి దివ్యక్షేత్ర

## శ్రీభూనీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి పంచాహ్నిక ఏకకుండాత్మక

# ప్రథమ బ్రహ్మోత్సవములు

**తేది 22.01.2018 సోమవారము నుండి 28.01.2018 ఆదివారము వరకు**

### నిత్య కార్యక్రమ వివరములు

**తేది 23.01.2018 నుండి 27.01.2018 వరకు**

**ఉదయం 5.30 గం॥ల నుండి మధ్యాహ్నము 12.30 వరకు**

సుప్రభాతసేవ ప్రాతఃకాలారాధన, నివేదన గోష్ఠి, యాగశాలలో ద్వారతోరణధ్వజకుంభారాధన, వేదవిన్నపములు చతుస్థానార్చన విశేషహోమములు, పంచసూక్త పరివార, ప్రాయశ్చిత్త హోమములు, నివేదప, నిత్యపూర్ణాహుతి, బలిహరణ, శాత్తుమురై, ప్రసాదగోష్ఠి.

**సాయంత్రం 5గం॥ నుండి 9.30 వరకు**

సాయంకాలారాధన శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్రపారాయణ యాగశాలలో ద్వారతోరణధ్వజకుంభారాధన, చతుస్థానార్చన విశేషహోమములు, పంచసూక్త, పరివార, ప్రాయశ్చిత్త హోమములు, నివేదన, నిత్యపూర్ణాహుతి, బలిహరణ, శాత్తుముఱై, ప్రసాదగోష్ఠి.

### విశేష కార్యక్రమ వివరములు

| తేది | ఉదయము | సాయంకాలము |
|---|---|---|
| 22.01.2018 సోమ॥ | ఉత్సవారంభస్నపనము | అంకురారోపణ, వైనతేయపటాధివాసము |
| 23.01.2018 మం॥ | ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠ | భేరీపూజ, దేవతాహ్వానము |
| 24.01.2018 బుధ॥ | రథసప్తమి ఆదిత్యహృదయపారాయణం | వాహనసేవ, ఎదుర్కోలు ఉత్సవము |
| 25.01.2018 గురు॥ | కళ్యాణమహోత్సవము | గరుడవాహనసేవ |
| 26.01.2018 శుక్ర॥ | చతుస్థానార్చన, సమాశ్రయణములు | చతుస్థానార్చన, వాహనసేవ |
| 27.01.2018 శని॥ | చతుస్థానార్చన, అవభృథస్నానము చక్రతీర్థము | శ్రీ పుష్పయాగం, ద్వాదశారాధన, దేవతోద్వాసన మహాపూర్ణాహుతి, ధ్వజావరోహణం, సప్తావరణ, కుంభప్రోక్షణ. |
| 28.01.2018 ఆది॥ | ఉత్సవాంతస్నపనము, ఋత్విక్సమ్మానము<br>భీష్మైకాదశి శ్రీ విష్ణుసహస్ర నామ జయంతి | ఏకాంత సేవ |